అక్రమ నిర్మాణం పరిశీలన..

సిటీబ్యూరో, జనవరి 4(నమస్తే తెలంగాణ): శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామంలోని అయ్యప్పసొసైటీలో 684 గజాలలో నిర్మిస్తున్న భవనాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం పరిశీలించారు. జీహెచ్ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులు పట్టించుకోకుండా సెల్లార్, గ్రౌండ్ప్లోర్తో పాటు 5 అంతస్తుల భవనాన్ని నిర్మిస్తుండగా స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు హైడ్రా, రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. హైకోర్టు ఆర్డర్ మేరకు జీహెచ్ఎంసీ ఈ భవనాన్ని కొంత కూల్చినా ఇదేదీ పట్టించుకోకుండా తిరిగి భవనాన్ని నిర్మిస్తుండగా కొందరు హైడ్రా కమిషనర్ దృష్టికి తెచ్చారు. అక్రమ కట్టడమని హైకోర్టు తేల్చి చెప్పినా తిరిగి భవనాన్ని నిర్మిస్తుండటంతో రంగనాథ్ తీవ్రంగా పరిగణించారు.

అయ్యప్పసొసైటీలో అక్రమనిర్మాణాన్ని పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్

పుస్తక ప్రదర్శన ముగిసినా..

ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శన ముగిసి వారం రోజులు గడుస్తున్నా నిర్వాహకులు షెడ్లతో పాటు చెత్తా చెదారాన్ని తొలగించక ఎక్కడికక్కడే వదిలేశారు. దీంతో క్రీడాకారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి, 249/3RT, 1వ అంతస్తు, ఎస్.ఆర్.నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500 038.

హైపోతికేషన్ డీడ్ క్రింద బ్యాంకుకు సెక్యూరిటీగా తనఖాపెట్టబడిన వాహనం అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన

దిగువ పట్టికలో తెలిపిన విధంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు మిగిలిన బకాయిలను రాబట్టుకొనుట కొరకు బ్యాంక్/ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/చార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి (56000)చే స్వాధీనం చేసుకోబడిన దిగువ వాహనం ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'', ''అక్కడ ఏమున్నదో అదే'' మరియు ''తిరిగి ఆశ్రయించ వీలులేని'' ప్రాతిపదికన **22-01-2025 మ॥ 1.00 గం. నుండి మ॥ 2.00 గం. వరకు** విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రుణగ్రహీత(లు)/ హామీదారు(లు), బకాయి మొత్తం, వాహనం సంక్షిప్త వివరణ, స్వాధీనత రకం, రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:

రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు/బ్రాంచి	రాబట్టుకొను బకాయిలు (రన్నింగ్ లెడ్జెర్+ వడ్డీ+వ్యయాలు మరియు ఖర్చులు) 30.11.2024 నాటికి	వాహనం పూర్తి వివరాలు	స్వాధీనత రకం	రిజర్వు ధర / బయానా	బయానా దాఖలుకు అకౌంట్ వివరాలు
1. యరం అనూష A/c. No. 043516520000019	మొత్తం బకాయిలు: రూ. 39,60,467.20 కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీ మరియు ఖర్చులు	i. రిజిస్ట్రేషన్ నెం. : TS 07 JM 2234 ii. రిజిస్ట్రేషన్ సంవత్సరం : 04/11/2022 iii. తయారీ సంవత్సరం : 08/2022 iv. తయారీ : టొయోటా v. మోడల్ : ఫార్చ్యూనర్ సిగ్మా 4 AT vi. కలర్ : బ్లాక్ vii. చాసిస్ నెం. : MBJBA3FS4008356390822 viii. ఇంజిన్ నెం. : 1GDA674193 ix. ఇంధనం వాడకం : డీజిల్ x. మీటర్ రీడింగ్ (ఓడోమీటర్) : NA ట్రాన్స్‌మిషన్ : గుడ్	భౌతిక	రూ.32,85,000/- రూ.3,28,500/-	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అస్సెట్ రికవరీ బ్రాంచ్ A/c No: 560001980050000 IFSC: UBIN0556009

వేలం తేది, సమయం : 22-01-2025న మ॥ 1.00 గం. నుండి మ॥ 2.00 గం. వరకు.
వివరాలకు బ్యాంక్ అధికారిని సంప్రదించండి : CRV కృష్ణ కిషోర్, చీఫ్ మేనేజర్, మొబైల్: 9987321173.

- కాగోరు బిడ్డర్లు బిడ్‌ను దాఖలు చేసే ముందు వాహనమును తనిఖీ చేసుకొని, తమకుతాము సంతృప్తి చెందుట బిడ్డర్ల బాధ్యత.
- కాగోరు బిడ్డర్లు బిడ్ దరఖాస్తుతో పాటు KYC డాక్యుమెంట్లను దాఖలు చేయవలెను.
- వేలం పైన తెలిపిన విధంగా రిజర్వు ధర వద్ద ప్రారంభమగును.
- ఇ-వేలం ముగింపులోగా అత్యధిక బిడ్ (రిజర్వు ధరకు పైన) వేసిన బిడ్డరును గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడును.
- అమ్మకం సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా దాని నిర్ధారణకు లోబడి గెలుపొందిన బిడ్డరు పేరున నిర్ధారణ చేయబడును.
- గెలుపొందిన బిడ్డరు మిగిలిన మొత్తాన్ని వేలం తేదీ నుండి 15 రోజులలోగా తప్పనిసరిగా చెల్లించాలి, లేనిచో బయానా జప్తు చేసుకోబడును.
- ఏకారణాలు తెలియజేయకుండా వేలాను వాయిదావేయ/రద్దుచేయ లేదా నియమనిబంధనలను మార్పు చేయుటకు బ్యాంకుకు హక్కు కలదు.
- అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కొరకు బ్రాంచ్‌ను సంప్రదించండి.

తేది: 04-01-2025, ప్రదేశం: హైదరాబాద్. బ్రాంచి మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పోలీసులమని బెదిరించి రూ.48.38 లక్షల టోకరా

- కేసును చాలెంజ్‌గా తీసుకున్న పోలీసులు
- ముగ్గురు నిందితుల అరెస్ట్

సిటీబ్యూరో, జనవరి (నమస్తే తెలంగాణ): స్పాప్‌చాట్‌లో పరిచయమైన యువతిని పోలీసులమంటూ బెదిరించి రూ.48.38లక్షలు టోకరా వేసిన ముగ్గురు ఘరానా సైబర్ నేరగాళ్లను నగర సైబర్‌క్రైమ్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. నిందితుల నుంచి మూడు సెల్‌ఫోన్లు, వివిధ బ్యాంక్‌లకు చెందిన ఐదు పాస్‌బుక్కులు, ఐదు డెబిట్ కార్డులు, ఒక క్రెడిట్ కార్డు, మూడు సిమ్‌కార్డులను స్వాధీనం చేసుకున్నారు. సైబర్‌క్రైమ్ డీసీపీ ధార కవిత కథనం ప్రకారం.. నగర యువతికి స్పాప్‌చాట్‌లో పరిచయమైన అమన్‌జోషి నమ్మకంగా వ్యవహరిస్తూ రూ.15వేలు అప్పుగా తీసుకున్నాడు. ఎన్నిసార్లు అడిగినా తిరిగి చెల్లించకపోగా తన అనుచరులైన ప్రశాంత్ బిరాదర్, రోహిత్ శర్మతో కలిసి ఆ యువతి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు దోచుకోవాలని పథకం పన్నాడు. ఇందులో భాగంగా రోహిత్ యువతికి ఫోన్‌చేసి తాము క్రైమ్ విభాగానికి చెందిన పోలీసులమని, 'అక్రమ బంగార వ్యాపారం చేసే అమన్ జోషికి మీకు సంబంధాలున్నాయని, త్వరలో మిమ్మల్ని అరెస్ట్ చేస్తాం' అని బెదిరించాడు. బెయిల్ కోసం రూ.1.60 లక్షలు ఇవ్వాలని తొలుత చెప్పిన రోహిత్ ఆ తర్వాత రూ.2 లక్షలకు పెంచాడు. అయితే ఎక్కడ తన కెరీర్ దెబ్బతింటుందో అన్న భయాందోళనకు గురైన యువతి రోహిత్ అడిగిన నగదును ఆన్‌లైన్ ద్వారా పంపింది. కానీ ఇంతటితో ఆగకుండా ఆ యువతిని తరచూ వేధిస్తూ రూ.48.38 లక్షల వరకు దోచేశారు. దీంతో బాధితురాలు గత సంవత్సరం ఆగస్టు 22న నగర సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు దర్యాప్తు జరిపిన పోలీసులు ప్రధాన నిందితుడైన అమన్‌జోషితో పాటు అతడికి సహకరించిన ప్రశాంత్, రోహిత్ శర్మను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాల మేరకు డీసీపీ కవిత, ఏసీపీ శివమారుతి ఆధ్వర్యంలో సైబర్‌క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.నరేష్, ఎస్ఐ బి.మన్మోహన్‌గౌడ్, హెడ్‌కానిస్టేబుల్ ఎం.వెంకటేష్, మహ్మద్ ఫిరోజ్, కానిస్టేబుళ్లు ఎ.రవికుమార్, ఎల్.తిరుమలేష్, ఎండీ ఇలియాస్ అలీలు నిందితులను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించారు.

పిలిచి.. పొడిచి

వసతి గృహంలో యువకుడి దారుణ హత్య
వివాహేతర సంబంధమే కారణమని అనుమానం

పీర్జాదిగూడ, జనవరి 4: ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఈ దారుణ ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి పీర్జాదిగూడలోని ఓ బాయ్స్ హాస్టల్‌లో జరిగింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. పీర్జాదిగూడ మల్లికార్జున్‌నగర్‌లో సంవత్సర కాలంగా పద్మ అనే మహిళ అనురాగ్‌రెడ్డి పేరుతో బాయ్స్ హాస్టల్ నడుపుతున్నది. జనగామ జిల్లా, లింగాల ఘనపూర్ మండలం, బండ్లగూడెం గ్రామానికి చెందిన అనిరెడ్డి మహేందర్‌రెడ్డి(36) క్యాబ్ నడుపుతూ ఈ హాస్టల్‌లో ఉండేవాడు. నిర్వాహకురాలితో మహేందర్‌రెడ్డికి ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. కొన్నాళ్లకు వీరి మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి.. అనంతరం హాస్టల్‌కు అప్పుడప్పుడు వస్తూ వెళ్తుండేవాడు. ఈ క్రమంలో హాస్టల్‌కు రమ్మని పద్మ పిలువడంతో శుక్రవారం తెల్లవారు జామున మూడు గంటలకు వెళ్లాడు. అప్పటికే రూంలో సూర్యాపేటకు చెందిన అతడి స్నేహితుడు కిరణ్‌రెడ్డితో కలిసి పద్మ ఉన్నది. ఇది గమనించిన మహేందర్‌రెడ్డి వారితో గొడవకు దిగాడు. దీంతో కిరణ్‌రెడ్డి, పద్మలు వంటకు ఉపయోగించే గంటె, కూరగాయలు కోసే చాకుతో మహేందర్‌రెడ్డిపై విచక్షణంగా దాడి చేశారు.ఈ ఘటనలో తీవ్ర గాయాలైన మహేందర్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తున్నది. పథకం ప్రకారమే ఈ హత్య జరిగిందని.. వివాహేతర సంబంధమే దీనికి కారణమని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని గాంధీకి తరలించారు.

రూ.8 కోట్ల ఆస్తి బుగ్గిపాలు

ఎల్కట్రికల్ గోదాంలో ఎగిసి పడుతున్న మంటలు

పీర్జాదిగూడ, జనవరి 4: విద్యుదాఘాతంతో ఓ ఎల్కట్రికల్ బైక్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఎల్కట్రికల్ బైక్‌లు, వాటి విడి భాగాలు బుగ్గి పాలు కాగా సుమారు రూ.8 కోట్ల నష్టం జరిగింది. ఈ ప్రమాదం శనివారం మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధి పీర్జాదిగూడలో జరిగింది. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రామకృష్ణానగర్ కాలనీలోని వర్స్ గ్లోబల్ ట్రేడ్ ప్రైవేట్ లిమిటెడ్ ఎల్కట్రికల్ బైక్ గోదాంలో శనివారం సాయంత్రం షార్ట్‌సర్క్యూట్ జరిగి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గోదాంలో బైక్‌లు కాలిబూడిదయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలకు అదుపులోకి తెచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న మేడిపల్లి పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.8 కోట్ల నష్టం జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు.

ప్రతీ సోమవారం 'హైడ్రా' ప్రజావాణి

సిటీబ్యూరో, జనవరి 4(నమస్తే తెలంగాణ): చెరువులు, ప్రభుత్వ స్థలాలు, నాలాలు, పార్కుల పరిరక్షణలో ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు ఇక ప్రతీ సోమవారం ప్రజావాణి నిర్వహించనున్నట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6నుంచి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో స్థానికుల నుంచి ఫిర్యాదులతో పాటు సలహాలనూ స్వీకరిస్తామని తెలిపారు. ప్రభుత్వసెలవులు మినహాయించి ప్రతీ సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు రాణిగంజ్ బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ప్రజావాణి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఫిర్యాదులతో పాటు అందుకు సంబంధించి అన్ని వివరాలు తీసుకుని కార్యాలయానికి రావాలని సూచించారు. సందేహాలుంటే 040 29565758,29560596 నెంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE, RANGAREDDY DISTRICT, AT L.B. NAGAR
C.M.A No. 128 OF 2023

BETWEEN:
Smt. Fatima Irfan ...Appellant/ Respondent No.17/ Defendant No.17
AND
Smt. E. Narsamma @ E. Laxmi & 2 Others ...Respondents/Petitioners/Plaintiffs
Smt. Sonnaila Laxmi & 18 Others ...Respondents/Respondents/Defendants

NOTICE ISSUED TO - R12- SONNAILA SAMBHA SHIVUDU, R13 - SONNAILA SYAMALA, R15 – MANGALI SIRIAMAND, R16- MIRZA FIRASAT BAIG, R17- KANYA DEVI, R18 – G. VENKAT REDDY, R19 - M.PRABHU, R21 – HANUMANTH REDDY

The appellant filed C.M.A No. 128 of 2023 before the Hon'ble III Additional District Judge, at Ranga Reddy District, At L.B. Nagar, seeking setting aside of the order of status quo granted by the Hon'ble Junior Civil Judge, Ranga Reddy District, At Chevella in I.A No. 149 of 2018 in O.S No. 66 of 2018 on dt: 21.11.2023 with respect to Suit Schedule Property.

When the matter was called on 27.12.2024, the Hon'ble court vide order dt. 27.12.2024 was pleased to permit substitute service in C.M.A No. 128 of 2023 and directed the appellant to issue notice against **R12- Sonnaila Sambha Shivudu, R13 - Sonnaila Shyamala, R15 - Mangali Siriamand, R16- Mirza Firasat Baig, R17- Kanya Devi, R18 - G. Venkat Reddy, R19 - M.Prabhu, R21 - Hanumanth Reddy**, by way of paper publication.

Please note that the above matter is coming for hearing, and your appearance in person or through an advocate on **31.01.2025**. If you fail to appear on the said date, the matter will be decided in your absence.

KHAMAR KIRAN KANTAMNENI, ADVOCATE
14 Law Chambers,
2nd Floor, 8-2-320/A, Road No.14, Resham Bagh, Banjara Hills, Hyderabad – 500034. **Cell. No: +91 8886886895**

నగరానికి గోవా మద్యం

వాస్కోడీగామా రైలులో ఎక్సైజ్ అధికారుల తనిఖీలు
రూ.1.50లక్షల విలువైన 117మద్యం బాటిళ్లు స్వాధీనం

సిటీబ్యూరో, జనవరి 4(నమస్తే తెలంగాణ): గోవా నుంచి నగరానికి నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం సరఫరా చేస్తున్న ఒకరి ఎక్సైజ్ అధికారులు అరెస్ట్ చేశారు. పలువురిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్‌టీఎఫ్ ఈఎస్ ప్రదీప్‌రావు కథనం ప్రకారం.. ఇటీవలి కాలంలో గోవా నుంచి పెద్ద నగరానికి వచ్చే వాస్కోడీగామాలో కొంత మంది నాన్‌డ్యూటీపెయిడ్ మద్యం తీసుకువస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ పోలీసులు శనివారం రైలు వచ్చే మార్గమైన శంషాబాద్ నుంచి సికింద్రాబాద్ వరకు సోదాలు నిర్వహించారు. పలువురి వద్ద రూ.1.50 లక్షల విలువ చేసే 117మద్యం బాటిళ్లు లభించాయి. అందులో జోసెఫ్ వద్ద 15 మద్యం బాటిళ్లు లభించడంతో అతడిని అరెస్టు చేశారు. మిగిలిన వారిని అదుపులోకి తీసుకుని నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీలు చేసిన వారిలోఎస్‌టీఎఫ్ ఇన్‌స్పెక్టర్ భిక్షారెడ్డి, ఎస్ఐ బాలరాజు, కానిస్టేబుల్ యాదగిరి, శ్రీనివాస్, ప్రసన్న, కౌశిక్, అనీఫ్, సాయి, నితిన్ ఉన్నారు.

చైనా మాంజా అమ్ముతుండగా కేసు

కాచిగూడ, జనవరి 4: నిషేధిత చైనా మాంజా అమ్ముతున్న ఒకరిపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై హెచ్.నరేశ్ వివరాల ప్రకారం గోల్నాకకు చెందిన వినోద్‌కుమార్ కుమారుడు మాన్‌కోల్‌సాయి(23) కొన్ని రోజులుగా గోల్నాక కూరగాయల మార్కెట్‌లో గుట్టుచప్పుడు కాకుండా చైనా మాంజా అమ్ముతుండగా శుక్రవారం రాత్రి కాచిగూడ పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

మోంగనీస్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

బొల్లారం, జనవరి 4: గడువు తీరిన పదార్థాలు, బొద్దింకలు, ఎలుకలు తిరుగుతున్న ప్రదేశంలోనే కేక్‌లు తయారు చేస్తున్న మోంగనీస్ బ్రెడ్ ఫ్యాక్టరీపై శనివారం ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. బొల్లారంలో ఉన్న ఈ ఫ్యాక్టరీలో ఏసీలు సరిగా పని చేయకపోవడంతో ఆహారం కలుషితమవుతున్నదని.. అపరిశుభ్రంగా ఉన్న ఫ్రిడ్జ్‌లు,ప్లాస్టిక్ డ్రమ్ముల్లో కేకులు తయారీ చేస్తున్నట్లు ఈ తనిఖీల్లో తేలింది. అంతేకాక ఉద్యోగుల ఆరోగ్య రికార్డులు, సర్టిఫికేట్లు లేకపోవడాన్ని గుర్తించిన అధికారులు.. కాలం చెల్లిన కోకోనట్ పౌడర్, కేసర్,వెనిలా, ఫైనాఫిల్ సిరప్‌లను సీజ్ చేసి పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు తరలించారు.

వివాహిత ఆత్మహత్య

కుత్బుల్లాపూర్, జనవరి 4: అనుమానాస్పద స్థితిలో వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన పేట్ బషీరాబాద్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన పద్మ(32)కు అమలాపురానికి చెందిన సతీశ్‌తో ఐదు నెలల క్రితం వివాహం జరిగింది. అయితే సుభాష్‌నగర్ డివిజన్ భాగ్యలక్ష్మి కాలనీలో కిరాయికి ఉంటున్న పద్మ ప్రైవేట్ బ్యాంకులో లోన్ రికవరీ ఏజెంట్‌గాచేస్తుండగా భర్త సతీష్ దొడ్ల పాల డెయిరీలో ఏజెంట్‌గా పని చేస్తున్నాడు. కాగా శనివారం సాయంత్రం భర్త ఇంట్లో లేని సమయంలో పద్మ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. అయితే ఈ మృతికి గల కారణాలు తెలియరాలేదు.

స్నేహితులతో కలిసి రోడ్డు దాటుతుండగా..

బడంగ్‌పేట, జనవరి 4: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. ఈ ఘటన మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. మీర్‌పేట సీఐ నాగరాజు కథనం ప్రకారం మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జిల్లెలగూడకు చెందిన కూరెళ్ల అనిల్ బుధవారం బీజేపీ క్వాటర్స్ దగ్గర స్నేహితునితో కలిసి నడ్చుకుంటూ రోడ్డు దాటుతున్నాడు. ఈ క్రమంలో బాలాపూర్ చౌరస్తా నుంచి మందమల్లమ్మ వైపు వస్తున్న గుర్తు తెలియని వాహనం అతివేగంతో వచ్చి అనిల్‌ను ఢీ కొట్టింది. దీంతో అనిల్‌కు తీవ్ర గాయాలు కాగా.. ఉస్మానియాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. కేసును దర్యాప్తు చేస్తున్నామని సీఐ నాగరాజు తెలిపారు.

అసలు నాకు ఏం రాదా?

చదువు రావడం లేదని మనోవేదనతో విద్యార్థి ఆత్మహత్య
సూసైడ్ లెటర్ రాసి బలవన్మరణం

శామీర్‌పేట, జనవరి 4 : ''ఏంటి రా బాబు నా జీవితం. పిచ్చి లేస్తుంది. ఏమి రావు.. ఎప్పుడు చూడు తినడం పడుకోవడం. ఏంటి నా లైఫ్.. అసలు నాకు నిజంగానే ఏమి రావా.. ఏంటి అసలు నా లైఫ్ మొత్తం ఇలానే ఉంటుందా. నాకంటూ ఎవరు లేరా? చచ్చి పోవాలనిపిస్తుంది.'' అంటూ సూసైడ్ లెటర్ రాసిన ఓ విద్యార్థి తనువు చాలింది. బాత్రూమ్‌లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన జీనోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. తుర్కపల్లిలోని ఉమ శంకర్ రైస్‌మిల్‌లో నాగవెంకట రమణ, లక్ష్మీలు పని చేస్తుండగా వారి కూరుతు తేజస్విని సాయి దుర్గా లక్ష్మీ(16) స్థానికంగా ఉన్న ఓ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నది. చదువు రావడం లేదని.. ఎంత చదివినా గుర్తు ఉండటం లేదని మనోవేదనకు గురవుతూ ఉండేది. దీంతో సూసైడ్ లెటర్ రాసి బాత్రూమ్‌లో ఉరి వేసుకుంది. శనివారం ఉదయం నిద్ర లేచిన తల్లి బాత్రూంలో తన కూతురు ఉరి వేసుకొని ఉన్న విషయాన్ని గమనించి కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం ఇచ్చింది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నిందితులకు గరిష్ట శిక్షలు పడేలా చూడాలి..

రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, జనవరి 4(నమస్తే తెలంగాణ): నిందితులకు గరిష్ట శిక్షలు పడడమే లక్ష్యంగా పోలీసు అధికారులు పనిచేయాలని రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు సూచించారు. కేసుల దర్యాప్తు, నిందితులకు శిక్ష పడడంలో ఉత్తమ పనితీరు కనబర్చిన అధికారులు, సిబ్బందికి రివార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసుల్లో తక్షణమే స్పందించి నేరస్తులను పట్టుకుని బాధితులకు న్యాయం చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 23 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి శనివారం రాచకొండ కమిషనరేట్‌లో రివార్డులు, ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నేర పరిశోధన, దర్యాప్తులో పాల్గొనే అన్ని స్థాయిల సిబ్బంది, అధికారులు నేరస్తులకు శిక్ష పడడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రతి కేసు దర్యాప్తు చట్టం పరిధిలో నిష్పక్షపాతంగా జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, అదనపు డీసీపీ(అడ్మిన్) శివకుమార్, ఐటీ సెల్ ఏసీపీ నరేందర్‌గౌడ్, సీసీఆర్‌బీ ఏసీపీ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో శనివారం నిర్వహించిన మ్యాజిక్ షో అలరించింది. పీసీ సర్కార్ (జూనియర్) చేసిన మాయాజాలం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సల్ఫీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-326609

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326616

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990. NT-326901

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 25/01-కర్ణాటక; 18/02-కాశీ; 14/03-ముక్తినాథ్; 04/05-చార్‌ధామ్, 07/05-దో ధామ్, సరస్వతి పుష్కరాలు @ 9676637578, 9908844377. NT-326634

★SKVM టూర్స్: 5 మార్చి శ్రీలంక; 20 మార్చి నేపాల్ ముక్తినాథ్, పశుపతినాథ్ 11 రోజులు; 01 ఏప్రిల్ కాశీ, అయోధ్య, ప్రయాగ 3, 5, 9 రోజులు. Ph: 7032000178. NT-338987

BUSINESS OFFER

★Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332. NT-337722

PLOT FOR SALE

★Bhongiri Yellamma Temple Opp. HMDA Villa Plots & Ghatkesar Two HMDA Villas "Low Cost". Cont: 9121830146, 9154270146. NT-326617

★Farm Plots for Sale: 3000 Per Sq.Yard, Near 400 Acres Govt. Sez, Kalwakurthy, Srisailam Highway. Ph: 7981200477. NT-326920

★శ్రీ బాలాజీ రెసిడెన్సీ @ కేశంపేట, షాద్‌నగర్ DTCP & RERA Aprvd. లేఔట్ Plots గజం @ 10,666/- (పండుగ ఆఫర్: నెలకు 20 వేల EMIతో 50 నెలలు). 9949695027. NT-326927

★JB's INFRA PROJECTS offering Highway Facing HMDA, DTCP Plots Kongarakalan, Ibrahimpatnam, Mall, Choutuppal. Bank Loan avilable. Call for more details: 9985247475. NT-338993

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720. NT-326615

★RERA/HMDA Approved Plots at Warangal H.W., Bibinagar (Near AIIMS), Bhongiri (Swarnagiri Temple), 80% bank loans. Ph. 98668 63345. NT-326625

HMDA PLOTS

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10 బండరావిరాల గేటెడ్ వెంచర్‌లో Premium Villa Plots కలవు. ఆ॥ డె॥ స్పాట్ రిజి॥ విత్ బ్యాంక్ లోన్. ఫోన్: 8464919899. NT-337776

LAND FOR SALE

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్, Ph: 9949165733. NT-335192

★మన తెలంగాణలో కొల్లాపూర్-తిరుపతి హైవే మరియు బెంగుళూర్ హైవేలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో, 1/2 ఎకరం భూమి కేవలం 15 లక్షలు మాత్రమే. Ph: 9177619716. NT-337362

FLAT FOR SALE

★3BHK Flat at C-6/503, Sanskruthi Township, Near Pocharam Infosis, Near Warangal Highway. Contact: 9440476684 / 9550163401. NT-326631

★మాసబ్ ట్యాంక్, సరోజినీదేవి కంటి ఆసుపత్రి దగ్గరలో కొత్త కన్‌స్ట్రక్షన్, గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. లోన్ వస్తుంది. Ph: 8919836685. NT-326924

TO-LET

★Lalapet Housing Colony, Opp. Ram Theatre 2 BHK Flat No. 201, Krishna Nilayam, H.No. 12-1-4/24, 24 hrs. Water, Car Parking, with Small Family (Employees Only). Ph: 6281802696, 6281741944. NT-326935

INSURANCE

★స్టార్ హ